## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తి...

**అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త:** జూన్ 11వన నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు నాగర్‌కర్నూల్ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈపరీక్షకేంద్రాల్లో 5130 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యుత్, తాగునీరు, సీసీ కెమెరాలు, తదితర సౌకర్యాలు పూర్తి చేసి పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణ కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా కట్టదిట్టమైన భద్రత చర్యల మధ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎలాంటి పోటీ పరక్షలు రాయకుండా డిబార్ చేయనున్నట్లు తెలిపారు.

## కొనసాగుతున్న బాధిత లబ్దిదారుల నిరసనదీక్ష



**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ భాధిత లబ్దిదారులు చేస్తున్న నిరసనదీక్ష శుక్రవారం కూడ కొనసాగింది. ఈ నిరసనదీక్షలను భాధిత లబ్దిదారులు గత నెల 28న ప్రారంభించారు. అయితే ఈ సమస్యను ఎవరు పట్టించుకోకపోవడంతో వారు మళ్ళీ నిరసనదీక్ష చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా బాధిత లబ్దిదారులు ప్రసంగించారు. 2019 లో విధ్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోనున్న శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానానికి సంబందించిన స్థలంలో 54 షాపులు నిర్మిస్తామని 54 కుటుంబాల వారితో ఒక్కొక్కరితో దాదాపు రూ.4లక్షల చొ ప్పున డిడిలు తీసుకున్నారన్నారు. అయితే ఇంతవరకు దాదాపు 4 ఏళ్ళు గడుస్తున్న షాపింగ్ కాంప్లె క్స్ పనులు పూర్తి చేయలేదని వారు ఆవేద న వ్యక్తపరిచారు. దీని గురించి ఎవరు కూడ పట్టించుకోవ డంలేదని వారు ఆరోపించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు పట్టించు కొని వెంటనే మా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పెద్దఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ భాధిత లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో ముందుకు..

**నియోజకవర్గ అభివృద్ధికి కృషి...**



**కల్వకుర్తి, జూన్2, ప్రభాతవార్త:** విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్‌నగర్, గచ్చుబావి కాలనీల్లో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. కాలనీల్లో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య పరంగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కాలనీ వాసులు ఉన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు..



**వెల్దండ, జూన్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఎల్దండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మొదటగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ రామకృష్ణ, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, ఏఓ కార్యాలయం వద్ద ఏఓ మంజుల, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏఈ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌తో పాటు పలు కార్యాలయాల్లో, సంస్థల్లో, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి అవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. అవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ అమరవీరులను స్మరించుకొని వారికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్, డీటీ శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్; నాయకులు నిరంజన్, మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్ ముదిరాజ్, హెచ్ఎం అంజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## కవి సమ్మేళనాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త:** రాష్ట్ర తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారం శుక్రవారం తెలిపారు. సాహిత్య దినోత్సవం సందర్భంగా 11వ తేదీన నాగర్‌కర్నూల్ పట్టణ సహకార సంఘం సమావేశ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనదలచిన జిల్లాలోని తెలుగు, ఊర్దు కవులు తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి అనే శీర్షికపై వారి పద్య, గద్య కవితలు రాసి అట్టి కాపీని జూన్ 7లోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అప్పగించాల్సిందిగా కోరారు. కవిత్వము 20 పంక్తులకు మించకుండా ఉండాలని, కవిత్వంతో పాటు వారి పేరు, మొబైల్ నెంబరు విధిగా రాయాలని సూచించారు. 7వ తేదీ తర్వాత వచ్చిన కవితలను పరిగణించబడవని, కవిత కాపీలను జిల్లా పౌర సంబంధాల అధికారి ఈ నెల 7వ తేదీ లోపు సమర్పించాలని కోరారు. జిల్లాలోని కవులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శ్రీరంగావురం, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. మొదటగా అధికారులు, ప్రజాప్రతినిధులు అమరవీరులకు నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి నేటితో పదేళ్లు అవుతోందని, ఈ సందర్భంగానే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అటు పార్టీ తరపున ఇటు ప్రభుత్వం తరపున పండుగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంది. ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. పోలీస్ స్టేషన్ దగ్గర సబ్ ఇన్‌స్పెక్టర్ కేటి మల్లేష్, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీడీవో ప్రసన్నకుమారి, సింగిల్‌విండో దగ్గర విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ వినీల రాణి కురుమయ్య, తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ మురళిగౌడ్ జాతీయపతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, గ్రామ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతన్న సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...



**వెల్దండ, జూన్02 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, జెడ్పీటీసీ విజితారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రాల్లోని వ్యవసాయ పొలాల్లో పశువులు పాకలు నిర్మించిన రైతులు ప్రభుత్వం నుంచి అందిన సహాయ చెక్కులను శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ చంద్రశేఖర్‌తో లబ్ధిదారులు అల్వాల్‌రెడ్డి, బొక్కల శేఖర్, రేవల్లి లక్ష్మమ్మ, కొయ్యల చంద్రయ్యలకు కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్; కోఆప్షన్ సభ్యులు ఎండీ.అలీమ్, రంగయ్య, ప్రభాకర్, దేవేందర్, ప్రసాద్, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాలు ప్రారంభం..

**- హాజరైన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి - ఆనందోత్సాహాల మధ్య సంబురంగా వేడుకలు**



దేవరకద్రలో ఎమ్మెల్యేతో కలసి జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం



జెండా ఆవిష్కరణ చేస్తున్న చైర్మెన్



నినాదాలిస్తున్న ప్రదీప్‌గౌడ్

**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాలను అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక యంపీడిఓ, తహశీల్దార్, మండల మహిలాసంఘం భవనంలో జరిగే ఈ వేడుకలలో ఎమ్మెల్యే ఆల పాల్గొన్నారు. అలాగే వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో చైర్మెన్ ఉమ్మిగారి విజయవెంకటేశ్ అధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మేజర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కొండ విజయలక్ష్మీ, ఈఓ సీత్యానాయక్. యంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేశ్, ఇందిరా గాంధీ కట్టవద్ద టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్వరాందాసుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్, దోబ్బలి అంనేయులు, నాయకులు కొండ శ్రీనివాసులు, ఉమ్మిగారి వెంకటేశ్, శ్రీకాంత్, కొండ భాస్కర్‌రెడ్డి, షరీఫ్, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష, మజహర్, మాజీ జడ్పీటీసి లక్ష్మీకాంత్‌రెడ్డి, యూత్ నాయకులు బండ హన్మిరెడ్డి, రాధాకృష్ణ, యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, పురేందం రెడ్డి, వెంకటాయపల్లిలో సర్పంచ్ సక్కరి అంజనేయులు, జీన్గరాలలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, కౌకుంట్లలో సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, చౌదర్‌పల్లిలో సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, బస్వాపూర్‌లో సర్పంచ్ హన్మంతుల అధ్వర్య ంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జెండాలను అవిష్క రించారు. స్వీట్లు పంచిపెట్టారు.

# కాంగ్రెస్ వస్తేనే ఆశయాలు నెరవేరుతాయి..

**డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అవతరణ సంబరాలు**



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న జిఎంఆర్, పార్టీ శ్రేణులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున రాష్ట్ర అవతరణ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్దాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధికి కృతజ్ఞతగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి క్లాక్‌టవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం క్లాక్‌టవర్ చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి, సోనియాగాంధి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఆశయాలు నెరవేర్చాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు ఏ లక్ష్యం కోసం కొట్లాడారో ఆ లక్ష్యం నెరవేరలేదన్నారు. బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికక్కడ అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దివాలా తీయించాన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అడ్డగోలు పాలనతో రూ. 4,50,000 కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ సర్వనాశనం చేసిందన్నారు. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అడ్డగోలు పాలనతో రూ. 4,50,000 కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ సర్వనాశనం చేసిందన్నారు. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని, అన్ని వర్గాల ప్రజలను టిఆర్ఎస్ మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం చేసే పార్టీ, తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గురించి సోనియాగాంధి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో యావత్ తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధి రుణం తీర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ డిసిసి అధ్యక్షులు రంగారావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్, సంజీవ్ ముదిరాజ్, జిల్లామహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్రరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్‌గౌడ్, పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సాయిబాబా, రాములుయాదవ్, జహీర్ అక్తర్, బెనహర్, సిరాజ్‌ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకుందం రమేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అవేజ్, మహబూబ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరులను స్మరిస్తూ రాష్ట్ర ఆవతరణ వేడుకలు:ఎమ్మెల్యే





కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎందరో విద్యార్థులు, ఉద్యోగులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరి పోస్తూ కాలికి గజ్జలు కట్టి ఊరూరా ఆటపాటలతో ప్రజలను చైతన్యపరుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర 10వ అవిర్భావ దినోత్సవ వేడుకలను కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలో ఘనంగా నిర్వహించారు. అనాటి ఉద్యమకారుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అమరులను యాదికి చేస్తూ అమరులను కొనియాడారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్, పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి ఆవరణలో, మార్కెట్ యార్డ్‌తో పాటు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, ఆర్డీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరై జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారథ్యంలో ఎంతో అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేస్తూ రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రైతు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయగీతంతో పాటు తెలంగాణ తల్లి గీతాన్ని ఆలపించిన చిన్నారులకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయగౌడ్, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బాలునాయక్, సైదులుగౌడ్, బోజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు వెంకటయ్య, శ్రీనివాస్‌రావు, రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణగౌడ్, ఫరీద్, సీఈఓ వెంకట్‌రెడ్డి, డీఎస్పీ గిరిబాబు, ఎస్ఐ రమేష్, ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డి, నాయకులు బావండ్ల మధు, నూనె శ్రీను, షాన్‌వాజ్‌ఖాన్, కుడుముల మనోహర్‌రెడ్డి, రవి, రాము, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు ఉన్నారు.

## పోలీస్ శాఖకు మరింతపేరు తేవాలి

**- మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ**



తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్2, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాపోలీస్ ప్రధానకార్యాలయంలో ఎస్పీ నరసింహ జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎందరో ప్రాణాల త్యాగఫలితాల కారణంగా సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించుకుటకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సరైన క్రమంలో నిర్వహించాలన్నారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడు ఉన్నప్పుడే సమాజాభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘవిద్రోహులపై కఠినంగా ఉంటూ సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజలందరికీ ఒకే రకమైన సేవలందిస్తున్నామన్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్‌శాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్పీ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీలు రమణారెడ్డి, లక్ష్మణ్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో రుక్మిణిబాయ్, ఎస్పీ పీఆర్‌వో శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం..

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పుస్కరించుకొని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి ఆదేశానుసారంగా జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నీళ్ల నిధులు నియామకాలు అనే పునాదుల మీద తెలంగాణ ఏర్పాటుచేసిన గొప్పనాకురాలు సోనియాగాంధీ అని పేర్కొన్నారు. రాష్ట్రసాధనకు 1200కి మందికిపైగా బలిదానాలు చేసుకు న్నారని గుర్తుచేశారు. వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్‌కిపార్టీకి ఓటేసి పార్టీ రుణం తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో టౌన్‌కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిత్యానందం, అశోక్‌యాదవ్, నర్సింహా యాదవ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహాయాదవ్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు వంశీరెడ్డి, వంశీచారి, అ నిల్‌రెడ్డి, అనుపకృష్ణయ్య, లక్ష్మమ్మ, ఎర్రఆనంద్, లింగంపేట యాద య్య, రాంప్రసాద్, ఖాజా, శరత్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## జడ్చర్లలో జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు..

**- 40మందికి పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు..**



**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త :** జడ్చర్లలో వివిధ విభాగాలకు చెందిన 40మంది జర్నలిస్టులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇండ్ల పట్టాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. శుక్రవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టాలు పంపిణీ చేయగా ఎమ్మెల్యేను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. చిరకాల కోరికను నెరవేర్చిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం సమాజం కోసం పాటుపడుతూ తమ జీవితాన్ని త్యాగం చేస్తూ ఎలాంటి పరిస్థితులు ఉన్నా విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. ఉద్యమంలోనూ వారి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే జర్నలిస్టులకు రూ.100కోట్ల ఫండ్ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కొవిడ్ సమయంలోనూ జర్నలిస్టుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్న ఘనత కేసీఆర్‌దే అని గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ఇబ్బంది ఉన్నా అండగా ఉంటానని భరోసానిచ్చారు. మిగిలిన అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అంతకముందు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, సారికారామ్మోహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, నాయకులు బాద్మి రవిశంకర్, నాగిరెడ్డి, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో అధికారుల స్థలపరిశీలన



**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** మన్యంకొండలో వివిధ పనుల కోసం శుక్రవారం అధికారులు స్థలపరిశీలన చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనల మేరకు వారు ఈ స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్‌లతో కలసి వారు లడ్డూ ప్రసాదం కౌంటరు, భక్తులు దేవస్థానం నుండి భక్తులు బయటకు వెళ్ళే దారిని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టూరిజం సిఈ వెంకటరమణ, డీఈఈ పర్వవేదిగౌడ్, ఏఈ మధుసూధనరెడ్డి, వర్క్ఇన్స్ పెక్టర్ రమేశ్, రోప్‌వే బోస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళి..

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మలితెలంగాణ తొలిఅమర వీరుడు శ్రీకాంతాచారికి బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు. జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీకాంతాచారి విగ్రహానికి జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీ రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీకాంతాచారి బలిదానంతోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఊపందుకున్నదని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్రశేఖర్ శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

## క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి...

**-ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి**



**కల్వకుర్తి, జూన్ 2, ప్రభాతవార్త:** క్రీడలు యువకుల్లో స్నేహభావంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు వరప్రసాద్‌రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో సోదర భావం పెంపొందుతుందని, ఓడన వారు నిరాశ చెందకుండా మల్లి గెలుపు కోసం శ్రమించాలని, చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని సూచించారు. అనంతరం క్రీడాకారులు వరప్రసాద్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్వేత యాదగిరిరెడ్డి, వార్డు సభ్యులు కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వంశీ, మహేందర్, క్రీడాకారులు, యువకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతి ..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

జిల్లా పోలీస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి ఇటీవల వినియోగంలోకి తేవడం జరిగిందని మంత్రి తెలిపారు. షీ టీంలను ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ, భరోసా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సైబర్ క్రైమ్ ఏర్పాటు చేసి ప్రజల సైబర్ నేరాల బారినపడకుండా అరికట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. 21 రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం పాఠశాల, కళాశాల విద్యార్థులు బాల భవనం చిన్నారులచే ఏర్పాటు చేసిన నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన 15 స్టాల్స్ ప్రదర్శనలను ముఖ్య అతిథులతో కలిసి మంత్రి ప్రారంభించి తిలకించారు. స్టాల్స్ ప్రదర్శన వివరాలనుమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ ప్రజాప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వల్ప కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ...

**మొదటి పేజీ తరువాయి భాగం..**

రాష్ట్ర ప్రభుత్వం అవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించాలని సూచించింది. అవిర్భావ వేడుకల్లో భాగంగా కలెక్టర్ భవన్ ఆవరణలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం ప్రాణాలర్పించి అమరులను స్మరించుకొని అమరులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి ఆయా శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆరుగురికి జైలుశిక్ష, జరిమానా..

### - మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి కోర్టు తీర్పు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్2, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురు ద్విచక్రవాహనదారులు పట్టుబడ్డారు. వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపర్చగా జడ్జి డీ నిర్మల నగదు జరిమానాతోపాటు నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11మందికి ఒక్కొక్కరికీ రూ.2500 చొప్పున జరిమానా విధించి జైలుశిక్ష విధించి నట్లు వెల్లడించారు. జిల్లా ప్రజలు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని, ఎదుటివారి జీవితాలను ప్రమాదంలో పడేయొద్దని పేర్కొన్నారు.

## రైతు దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్

**వంగూరు, జూన్ 02 ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని 143 రైతు వేదికలలో శనివారం నిర్వహించే రైతు దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం చారకొండ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి రైతు వేదికను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రైతు దినోత్సవాన్ని నిర్వహించే కార్యక్రమం వివరాలను, ఏర్పాట్లను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలమూడవ తేదీన రైతు దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు రైతు వేదికలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. పరిసరాలను పరిశుభ్రం చేసి, లైటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతు వేదిక ఆవరణలో దశాబ్ది ఉత్సవాల లోగోతో ముగ్గు వేయాలని సూచించారు. రైతులందరికి ముందస్తు సమాచారం అందించాలని, కరపత్రాలను పంపిణీ చేయాలని చెప్పారు. ఎద్దుల బళ్లు, ట్రాక్టర్లపై రైతులు ర్యాలీగా వేదికల వద్దకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి వ్యవసాయశాఖ సాధించిన ప్రగతిని వివరించాలన్నారు. రైతుభీమా, రైతుబంధు, 24 గంటల విద్యుత్ తదితర పథకాలపై రైతులతో మాట్లాడించాలని చెప్పారు. ఉత్తమ రైతులకు ధృవపత్రాలు అందించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, పంచాయతీకార్యదర్శులు ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద ఏర్పాట్లను సరిచూసుకున్నట్లు సూచించారు. వరికి బదులుగా ఆరుతడి పంటలైన కంది, పత్తి, ఆయిల్‌పామ్ లాంటి పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రైతు దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో సర్వంసిద్ధం చేసామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. అంతకు ముందు కల్వకుర్తి రైస్‌మిల్‌ను తనిఖీ చేసి రైతుల ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లను ఆదేశించారు.

## తెలంగాణ ఉద్యమ నేత అడ్డాకుల భీమన్న యాదవ్‌కు ఘన సన్మానం

**అడ్డాకుల, జూన్2, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నాయకులు అడ్డాకుల మండల జేఏసీ కన్వీనర్ సామాజిక సేవ పురస్కార గ్రహీత అడ్డాకుల భీమన్న యాదవ్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులను సన్మానించాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు భీమన్న యాదవ్‌ను శాలువా, పూలమాలతో పాటు రూ.10116 నగదు , మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిద్ధమవుతున్న దోబీ (వాషింగ్) ఏరియా

**వనపర్తి వైద్య విభాగం, జూన్2, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం సమీపంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో బట్టలు ఉతుక్కోవడానికి (వాషింగ్ ఏరియా) సిద్ధమవుతుంది. గత కొద్ది రోజుల క్రితం మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బాలింతల బంధువులు బట్టలుఉతుక్కోవడానికి పడుతున్న ఇక్కట్లను గుర్తించి ఎంసీహెచ్ ఆవరణంలో దోబీ (వాషింగ్) ఏరియాను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రికి వస్తున్న గర్భిణీలు, బాలింతల బంధువులు బట్టలు ఉతుక్కోవడానికి మాతా శిశు సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉన్న వాగు దగ్గరికి వెళ్లేవారు. ఇక్కడ వాషింగ్ ఏరియా ఏర్పాటు చేయడం వలన బట్టలు ఉతుక్కోవడానికి వాళ్లు పడుతున్నటువంటి ఇక్కట్లు తప్పనున్నాయి. కానీ కలెక్టర్ ఆదేశించినప్పటికీ వాషింగ్ ఏరియా పనులు చాలా నత్తనడకన సాగుతున్నాయని అక్కడికి వచ్చినటువంటి పనులు వేగవంతం చేసి సమస్య పరిష్కరించాలని బాలింతల బంధువులు తమ బాధ వ్యక్తం చేస్తున్నారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఆల

**మూసాపేట, జూన్ 02 ప్రభాతవార్త:** ఈనెల 8న జరిగే సభను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి 500 కోట్ల పెట్టుబడులతో మూసపేట మండలంలో ఈనెల 8న కొత్త కంపెనీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మూసాపేట మండలం వేముల దగ్గర ఎస్‌జిడి కార్మింగ్ టెక్నాలజీ కంపెనీ ఏర్పాటుకు మంత్రి కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఉండవల్లి, జూన్ 02 ప్రభాతవార్త:** అలంపూర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సెక్రెటరీ సంపత్‌కుమార్ అన్న ఆదేశాల మేరకు శుక్రవారం కంచుపాడు గ్రామంలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది స్టూడెంట్స్, ప్రజలు బలిదానాలు చేసుకుంటుంటే చూడలేక సోనియాగాంధి మనసు కరిగి తెలంగాణను ఉద్యమకారులకు, తెలంగాణ ప్రజలకు గిఫ్ట్‌గా తెలగాణ రాష్ట్రాన్ని సపరేట్‌గా చేయడానికి పెద్ద మనసుతో ఒప్పుకుని తెలంగాణను ఇవ్వడం జరిగింది. మరి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మీరు ఒకటి గుర్తుంచుకోండి జూన్ రెండవ తేదీ తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున సోనియాగాంధి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన తర్వాత తెలంగాణ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కంచుపాడు గ్రామ ప్రజలు కంచుపాడు రామయ్యచారి, గొల్ల వెంకటేశ్వర్లు అలియాస్‌బాబు, కూనపుల శివకుమార్, మద్దిలేటి, నడిపి షాలు, సూరినాయుడు, అడ్డాకుల నాగమ్మ, గణేష్‌నాయుడు, మద్దిలేటి, చిన్నగిడ్డన్న, సెంట్రింగ్ అశోక్‌పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గద్వాల ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జాతీయజెండాఎగురవేశారు. ప్రొ॥జయశంకర్, డా. బాబాసాహెబ్ అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి 9వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ 14 ఏళ్ల కొట్లాడి తొలి, మలిదశ ఉద్యమంతో నిజంచేసి 9ఏళ్ల పాలనతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ప్రపంచంలోని తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో నిలవడం జరుగుతుందన్నారు. తెలంగాణ అవతరించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు పదోయేట అడుగు పెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు జూన్ 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాలు ప్రతిరోజు ఒక కార్యక్రమం చొప్పున నిర్దేశించడం జరిగింది. మీరందరు అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఉత్సాహంగా ప్రతి ఒక్కరుపాల్గొని విజయవంతం చేయాలనికోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, ఆలయ కమిటి, వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ కార్యాలయంలో:** తెలంగాణ రాష్ట్ర అధికారి నుండి తొమ్మిది ఏళ్లు పూర్తిచేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి కార్యకర్తలకు జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుతపయ్య శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ బండారి భాస్కర్, ఇటిక్యాల జడ్పీటిసి హనుమంతు, గద్వాల ఎంపిపి ప్రతాప్‌గౌడ్, జడ్పీ సీఈఓ ముసాయిదా బేగం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురువ పల్లయ్య, శ్రీనాథ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.











పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ పాల్గొన్నారు. తహసిల్దార్ మంజుల, డిప్యూటి తహసిల్దార్ వరప్రసాద్, ఆర్ఐలు, వీఆర్ఓలు జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగిల్‌విండో కార్యాలయం వద్ద ఛైర్మన్ బండ వెంకటేశ్వర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. సీఈఓ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు. మూసపేట స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విజయ భాస్కర్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామ సర్పంచ్‌లు, సెక్రటరీ సమక్షంలో జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండలరెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, సెక్రెటరీ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, మూసపేటమండలజడ్పీటిసి, ఎంపిపిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**అమరచింత, జూన్2, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, జాతీయపథకాన్ని ఆవిష్కరించారు. అలాగే మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ చాంద్‌పాషా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు జాతీయ జెండాలను ఎగరవేశారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**వనపర్తి పట్టణ విద్యా విభాగం, జూన్2, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లోను , ప్రభుత్వ కార్యాలయాల్లోను , ప్రైవేటు పాఠశాల్లో కూడా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. తమ తమ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

**వీపనగండ్ల, జూన్2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చాలా ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాండు నాయక్ జాతీయ జెండా ఎగరవేశారు. వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకురావడం వలన ప్రజలకు భూముల రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చాలా సులువు అయిందని దీని వలన వెంటనే ఒకరి పేరు మీద నుండి ఇంకొకరి పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చాలా సులువైన పద్ధతి అని తెలిపారు.

**మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జాతీయ జెండా ఎగరవేశారు. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఎన్నో స్కీములు ప్రవేశపెట్టిందని వారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగానికి బడ్జెట్ కేటాయించిందని వారు తెలిపారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడమే తెలంగాణ ప్రభుత్వ మొదటి లక్ష్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, జడ్పీటీసీ, గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఆశా వర్కర్లు స్టాఫ్ నర్సు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**వీపనగండ్ల, జూన్2, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్రం ఏర్పడి నేటికి 10 సం.ల్లోకి అడుగు పెట్టిన సందర్భంగా ఆయా కార్యాలయాల్లో దశాబ్ది ఉత్సవాలు జాతీయ జెండా ఆయా కార్యాలయంలో ఎగరవేశారు. గ్రామ పంచాయతీ సరనపంచ్ పొంగూరు నరసింహారెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ, పశువైద్యశాల, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాండు నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు శాంతమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామన్‌గౌడ్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాధురి, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బి, ఎంపీటీసీ గుండపల్లి భాస్కర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్, జూన్ 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధరూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నజీమున్నిసాబేగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కర్రెప్ప, ఎంపిడిఓ అబ్దుల్ జబ్బార్, ఎంఈఓ సురేష్, ఎంపిఓ కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, సమ్యూల్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు, పోలీస్ సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు డిఆర్ విజయకుమార్, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, విక్రమ్ సింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీనాయకులు రాజారెడ్డి, వెంకటేష్‌నాయుడు, బిసి సెల్ అధ్యక్షుడు శ్రీను, ఇబ్రహీం, నౌషద్ పాల్గొన్నారు.

**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశానుసారం జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో దేవస్థానంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో తదితర పజలు నిర్వహించారు. దేవస్థానాన్ని రంగు రంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఈఓ శ్రీనివాస్‌రాజులతో పాటు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











**కెటిదొడ్డి, జూన్ 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం కెటిదొడ్డి మండల కార్యాలయంలో తహసిల్దార్ సుందర్‌రాజు, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిపి మనోహరమ్మ, గ్రామ పంచాయతీ దగ్గర సర్పంచ్ పావని వీరేష్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా మహాత్మా గాంధి, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. కెటిదొడ్డి మండల ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి పి. రామకృష్ణనాయుడు మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హనుమంతు, గ్రామ సర్పంచ్ పావని వీరేష్, ఎంపిటిసి భీమన్న, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి మహ్మద్ ఆజార్ మెహిద్దిన్, మండలపంచాయతీ అధికారి అబ్దుల్ సయ్యద ఖాన్, ఆర్ఐ ఉదయ్‌కిరణ్, పంచాయతీ కార్యదర్శి రంగన్న, గ్రామ అధ్యక్షుడు యుగందర్‌గౌడ్, వార్డు సభ్యులు పిల్లి శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు టీచర్ గోవిందు, కొండయ్య, ఆర్. వీరన్న, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమందడి, జూన్2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పెద్దమందడి మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ మేఘారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు సత్యారెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, గట్లఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, ఎస్ఎంసీ ఛైర్మన్ టైలర్ రవి, సింగిల్‌విండో డైరెక్టర్స్ నరేష్, మన్యంకొండ, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు కురుమూర్తి, రామాంజనేయులు, కుమ్మరి ఆంజనేయులు ఉషన్న, అల్వాల చంద్రశేఖర్‌రెడ్డి, ట్రాక్టర్‌శంకర్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ, జూన్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కోయిల్‌కొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కోయిల్‌కొండలో శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రేమ్‌రాజన జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శశికళ జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాంపాల్ తదితర కార్యాలయాల్లో ఆయా శాఖలకు సంబంధించి అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందిందని ఎంపిపి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజానీకానికి ఏదో ఒకరూపంలో ప్రభుత్వ ఫలాలను అందించడం జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాలను అందరం కలిసికట్టుగాజరుపుకోవాలనిఎంపిపిసూచించారు. జడ్పీ టిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మల్లయ్య యాదవ్, మండల వైస్‌ఎం పిపి బి.కృష్ణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, జూన్02 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సువర్ణరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మోహన్‌బాబు, వ్యవసాయశాఖ కార్యాలయంలో రాజేష్ ఖన్నా, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, మహిళా సమాఖ్య, ఉపాధి హామీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయాశాఖ అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గ్రామ సచివాలయంలో సర్పంచ్ మోహన్‌గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎంకప్ క్రీడా పోటీల్లోవాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి,









కబడ్డి విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన కస్తూర్బా గాంధి విద్యార్థినిలను గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు అభినందించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలకు రంగు రంగుల దీపాలతో అలంకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన సచివాలయాలలో సర్పంచ్‌లు, జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్య క్రమంలో జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఉషారాణి ప్రేమ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, యువకులు పాల్గొన్నారు.

**మూసాపేట, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అవతరించి నేటికి పది సంవత్సరాలు అయిందని ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే తొలిరోజైన శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, వివిధ సంస్థలు, పలు పార్టీల కార్యాలయాల జాతీయ జెండాల నెగురవేసి సంబరాలు నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి తెలంగాణ బిడ్డ పాలు పంచుకోవాలని అన్నారు. ఎంపిపి కార్యాలయం వద్ద ఎంపిపి గుంపనికళావతి జాతీయ జెండా ఎగరవేయగా ఎంపిడిఓ స్వరూప

## మృతుడి కుటుంబానికి ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం

**పెద్దమందడి, జూన్2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామానికి చెందిన మొగిలి శాంతయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై గురువారం రాత్రి మృతి చెందాడు. శాంతయ్య మృతి విషయం తెలుసుకున్న ఎంపీపీ మేఘారెడ్డి గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకులకు రూ.5వేలు ఇచ్చి శాంతయ్య కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆదేశించడంతో టీఎంఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతయ్య యాదవ్, వాకిటి బాలరాజు, మనిగిల్ల యాదవ సంఘం నాయకులు బాలకృష్ణ యాదవ్, ఆటోరాములు, చెవ్వ రాములు, రవీందర్‌గౌడ్, మన్యంకొండ, బాలయ్య, శివ యాదవ్ తదితరులు హాజరై శాంతయ్య కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. అలాగే మనిగిల్ల గ్రామానికి చెందిన యాదవ సంఘం తరపున అంత్యక్రియల నిమిత్తం మరో రూ.5వేలు అందజేశారు.



మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు, యాదవ సంఘం నాయకులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మద్దూరు, జూన్ 2 ప్రభాతవార్త :** మద్దూరు మండలంలో భూనీడ్ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పాఠశాలలో 2005,2006 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనం గొల్లగడ్డ శ్రీనివాసులు రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్‌కు తమ వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థులకు తమకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఒకరికి ఒకరు సహాయ పెడతామని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ప్రభుత్వ స్కూల్లో చదవడం వలన తమ జీవితాలకు స్వార్థం లభించిందని ఈ కార్యక్రమంలో అందరు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. 13 సంవత్సరాల తర్వాత మిత్రులందరిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని స్నేహితులందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## 9 ఏళ్లలో ఊహించని సంక్షేమం

### - తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్, జూన్2, ప్రభాతవార్త:** 9 ఏండ్లలో ఊహించని విధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని దేశం లోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దడం జరిగిందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల హృదయాలు ఆనందంతో గర్వం తో నింపుకున్న సందర్భమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న తెలంగాణ ప్రజలు గర్వించే క్షణం జూన్ 2వ తేదీ అని ఆయన గుర్తు చేశారు. 9 ఏళ్లలో ఊహించనంత సంక్షేమం అబివృద్ధి సాధించినట్లు ఆయన తెలిపారు. పరిశ్రమల మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర అభివృద్ధి దేశానికి ఆదర్శమని అన్నారు. నీళ్ల నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించిందని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాల వారు పాల్గొన్నారని, ఎంతో మంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ నివాళులర్పించారు.